క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎయిమ్ సభ్యులు

గుర్ల: మండలంలోని రాగోలు గ్రామంలో అంబేడ్కర్ ఇండియన్ మిషన్(ఎయిమ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని చీపురుపల్లి సీఐ సంజీవరావు, ఎయిమ్ సభ్యుడు సీతబాబు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చందక బంగారునాయుడు, ఎయిమ్ సభ్యులు కెల్ల భీమారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ తవుడు

గజపతినగరం రూరల్: మండలంలోని శ్రీరంగరాజపురంలో ఎస్‌డబ్ల్యూపీసీ(చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం) షెడ్ల నిర్మాణానికి జెడ్పీటీసీ గార తవుడు శనివారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పంచాయతీ విస్తరణాధికారి జనార్దన్‌తో పాటు స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



కనిమెరకలో ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అటవీశాఖ సిబ్బంది

బొండపల్లి: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అటవీ శాఖ సహాయ బీట్ ఆఫీసర్ ఆర్.స్వామి నాయుడు అన్నారు. నీటి సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, మొక్కల పెంపకం ఆవశ్యకత అంశాలపై మండలంలోని దేవుపల్లి, కనిమెరక గ్రామాల్లో ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది ఎస్.రవికుమార్, బి.సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

నగదు పురస్కారానికి ఎంపిక



విద్యార్థి రవీంద్రతో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, విద్యార్థి తల్లి

వేపాడ: 2022–23 విద్యాసంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన బోజంకి రవీంద్ర ప్రభుత్వ నగదు పురస్కారానికి ఎంపికైనట్లు వేపాడ ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. బోజంకివానిపాలెం గ్రామానికి చెందిన విద్యార్థి రవీంద్ర పదోతరగతిలో 583/600 మార్కులు సాధించారు. జిల్లాస్థాయిలో ద్వితీయబహుమతికి ఎంపికవ్వడంతో రూ.30 వేలు, నియోజకవర్గస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడంతో మరో రూ.10 వేల నగదు ప్రోత్సాహకానికి ఎంపికయ్యారు.విద్యార్థిని ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

25న మెజిస్టీరియల్ విచారణ

మహారాణిపేట: గత ఏడాది మార్చి 5న కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ కొత్తవలస మండలం రామలింగాపురం గ్రామానికి చెందిన గుంపాన శ్రీను అలియాస్ శ్రీనివాసరావు చనిపోయారని, ఆ మరణాన్ని లాకప్ డెత్‌గా పరిగణించి జిల్లా కలెక్టర్ మెజిస్టీరియల్ విచారణ చేయాలని విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 25న కలెక్టరేట్‌లోని కార్యాలయంలో విచారణ చేపట్టనున్నట్లు ఆర్డీవో శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసరావు ఎస్.కోట సబ్ జైలులో శిక్ష అనుభవిస్తున్న సమయంలో అనారోగ్యానికి గురయ్యారని, గత ఏడాది మార్చి 4న చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించారని, 5న మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతిచెందారని తెలిపారు. శ్రీనివాసరావు మరణానికి సంబంధించి తెలిసిన వారు 25న విచారణకు హాజరై లిఖితపూర్వకంగా వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు.

ఎస్‌డబ్ల్యూపీసీ సందర్శన

గంట్యాడ: మండలంలోని కరకవలస గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని (ఎస్‌డబ్ల్యూపీసీ) డీపీఓ శ్రీధర్ రాజా శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రానికి తీసుకువచ్చిన చెత్తతో వర్మీకంపోస్టు తయారు చేయించాలని పంచా యతీ సిబ్బందికి సూచించారు. గ్రీన్ అంబాసిడర్లు రోజూ ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

వలంటీర్ వ్యవస్థతో

అవినీతి రహితంగా పథకాల అమలు

- ‘వలంటీర్లకు వందనం’లో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ రఘురాజు



జామి: కుమరాంలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య,ఎమ్మెల్సీ రఘురాజు

జామి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రిక వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని కుమరాం గ్రామంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు పారదర్శకంగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం వారిని సత్కరించి, నగదు పురస్కారాలు అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన వలంటీర్, సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచా యని, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లో ఈ వ్యవస్థలను ప్రవేశ పెట్టేందుకు పరిశీలన చేస్తున్నాయని చెప్పారు. ప్రజల్లో ప్రజాప్రతినిధులకు లేని గుర్తింపు వలంటీర్లకు వచ్చిందన్నారు. రానున్నరోజుల్లో వలంటీర్లను నాయకులుగా మారుస్తామని సీఎం జగన్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు,ప్రభుత్వానికి వారధులు వలంటీర్లు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సర యు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవి కుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, స్థానిక సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, కంది పద్మావతి, ఏఎంసీ డైరెక్టర్ అప్పలనాయుడు, ఎంపీడీఓ సతీష్, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం

లక్కవరపుకోట: సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో గ్రామ వలంటీర్ల సేవలు అభినందనీయమని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. కొట్యాడ గ్రామంలో వలంటీర్లను అధికారులతోకలిసి శనివారం ఆయన ఘనంగా సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకానికి అనుగుణంగా ప్రతీ వలంటీర్ పనిచేయాలన్నారు. ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు, తహసీల్దార్ టి.రామకృష్ణ, సర్పంచ్ కొట్యాడ దేవి,నాయకులు కొట్యాడ మహేష్,ఎర్ర శ్రీను పాల్గొన్నారు.

గ్రామస్వరాజ్యం సాకారం

గంట్యాడ: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామసచివాలయ, వలంటర్ వ్యవస్థల ద్వారా పాలన, సేవలు ప్రజలకు చేరువయ్యాయని, గాంధీజి కలలుగన్న గ్రామస్వరాజ్యం సాకారమైందని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. పెదవేమలి గ్రామ సచివాలయంలో వలంటీర్లను శనివారం సత్కరించారు. జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఎంపీటీసీ పాటుపు రెడ్డి భవాని, సర్పంచ్ వర్రి పాపునాయుడు, ఉప సర్పంచ్ చప్ప నారంనాయుడు, పంచాయతీ కార్యదర్శి లెంక తవుడు తదితరులు పాల్గొన్నారు.



మెరకముడిదాం: సాతాంవలసలో వలంటీర్లను సత్కరిస్తున్న నాయకులు, అధికారులు



గంట్యాడ: పెదవేమలిలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ హైమావతి



లక్కవరపుకోట: కొట్యాడలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు



దత్తిరాజేరు: షికారుగంజిలో వలంటీర్లను సన్మానిస్తున్న నాయకులు,అధికారులు



బొండపల్లి: కొత్తపాలెంలో వలంటీర్లును సత్కరిస్తున్న ఎంపీపీ చలంనాయుడు,అధికారులు

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు

మెరకముడిదాం: గ్రామవలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు వైఎస్సార్ సీపీ నాయకులు తాడ్డి వేణుగోపాల రావు, కోట్లవిశ్వేశ్వరరావు అన్నారు. సాతాంవలస సచివాలయం పరిధి వలంటీర్లను శనివారం వారు సన్మానించారు. ఎంపీడీఓ పి.రామకృష్ణ, సర్పంచ్‌లు గోవింద్, అప్పల నాయుడు, మోహన్‌రావు, ఎంపీటీసీలు కొండలరావు, శంకరరావు, నాయకులు రామశివ, కృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలు..

బొండపల్లి: గ్రామ వలంటీర్లు ప్రజలకు పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారని ఎంపీపీ చల్లా చలం నాయుడు అన్నారు. మండలంలోని కొత్తపాలెం, వెదురువాడ గ్రామ సచివాలయాల పరిధి వలంటీర్లను శనివారం సత్కరించారు. ఎంపీడీఓ ఏ.వేదవతి, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, వెదురువాడ, జె.గుమడాం సర్పంచ్ లు కె.పైడిరాజు, మంత్రి చిన్నమ్మలు,వైఎస్సార్‌సీపీ నాయకులు మంత్రి గోవింద, ఎం.వెంకిరాజు,మోపాడ రామ్మూర్తి, వేమలి వెంకటరావు పాల్గొన్నారు.

హేళన చేసిన వారే పొగుడుతున్నారు...

దత్తిరాజేరు: వలంటీర్ వ్యవస్థను హేళన చేసిన టీడీపీ నాయకులే వలంటీర్ల సేవలను పొగుడుతున్నారంటే, ఈ ఘనత వలంటీర్ వ్యవస్థను నెలకొల్పిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు అన్నారు. షికారుగంజి, రామచంద్రాపురం సచివాలయాల్లో వలంటీర్లను ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన శనివారం సన్మానించారు. సర్పంచ్‌లు సుంకరి వెంకటరావు,గొర్జి సింహాచలం,బేత శ్రీదేవి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మండల శ్రీను, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దన్నాన త్రినాథరావు, పంచాయతీ కార్యదర్శి చిన్నారావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాత్సల్య పథకానికి 197 మంది గుర్తింపు

వేపాడ: కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న మిషన్ వాత్సల్య పథకానికి మండలం నుంచి 197 మందిని గుర్తించామని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కన్వర్జెన్సీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాత్సల్య పథకం కోసం అర్హులు నిరంతరం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తల్లి కాని తండ్రి కాని లేని పిల్లలు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే గృహనిర్మాణాలు, మన బడి నాడు–నేడు పనులపై సమీక్ష నిర్వహించారు. దబ్బిరాజుపేట, వావిలపాడు, పాటూరులోని ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలు, బానాది, దబ్బిరాజుపేట, శింగరాయి, వల్లంపూడి, వావిలపాడు పంచాయతీల్లో సచివాలయాల పరిధిలోని భవనాలు జూన్ నెలాఖారుకు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్ కృష్ణంరాజు, ఎంపీడీఓ కెఎస్ఎన్ పట్నాయక్, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

నెలాఖరుకు నాడు-నేడు పనులు పూర్తి చేయండి



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి దుర్గా ప్రసాద్

బొండపల్లి: నెలాఖరు నాటికి మనబడి నాడు–నేడు రెండో విడత పనులను శతశాతం పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎన్.వి.కె.దుర్గాప్రసాద్ హెచ్ఎంలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కో సం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని చెప్పారు.తహసీల్దార్ శ్రీనివాస్ మిశ్రా, నాడు–నేడు ఏఈఈ ఎల్.ఈశ్వరరావు, ఎంఈఓ బూసినాయుడు పాల్గొన్నారు.

కన్వర్జెన్సీ పనుల వేగవంతానికి చర్యలు

ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న కన్వర్జెన్సీ పనుల వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ చల్లా చలం నాయుడు సూచించారు. శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాలను వేగ వంతం చేయించాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి దుర్గా ప్రసాద్,ఎంపీడీఓ ఏ.వేదవతి పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రంలో తనిఖీలు



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు

దత్తిరాజేరు: మండలంలోని దత్తి గ్రామ ఆరోగ్య ఉప కేంద్రం(హెల్త్ సబ్‌సెంటర్)లో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంతో కలిసి శనివారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీలు చేశారు. సబ్ సెంటర్‌లో సిబ్బంది పనితీరు సక్రమంగా లేకపోవడం, గదుల్లో కుక్కలు నిద్రించడం,తలుపులు కన్నాలు పడి ఉండడం, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే దత్తిరాజేరు పీహెచ్‌సీ వైద్యాధికారికి ఫోన్ చేసి సబ్ సెంటర్లు తనిఖీలు చేసే తీరికా లేదా అని ప్రశ్నించారు. అలాగే పని తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని సబ్‌సెంటర్ సిబ్బందిని హెచ్చరించారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి



వేపాడ: వావిలపాడులో పూర్తిచేసిన గృహనిర్మాణం వద్ద అధికారులు



చీపురుపల్లిరూరల్: రావివలసలో జగనన్నకాలనీని సందర్శిస్తున్న మండల ప్రత్యేకాధికారి



గజపతినగరం రూరల్: కాళంరాజుపేట నిర్మాణాలు పరిశీలిస్తున్న అధికారులు



గంట్యాడ: కొఠారుబిల్లి గ్రామంలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న మోహన్‌రావు, శ్రీనివాస్



చీపురుపల్లిరూరల్: గరివిడి మండలం కోనూరులో ఇళ్లనిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

హౌసింగ్ డేలో భాగంగా జగనన్న కాలనీలతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను అధికారులు శనివారం పరిశీలించడంతో పాటు, లబ్ధిదారులతో సమావే శమై పలు సూచనలు చేశారు. నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. వేపాడ మండలం వావిలపాడు లేఅవుట్‌లోని ఇళ్ల నిర్మాణాలను గృహనిర్మాణ శాఖ ఏఈ అప్పలనాయుడు, ఐకేపీ ఏపీ ఓ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఏఈ ఆలీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవీ, గంట్యాడ మండలం కొఠారుబిల్లిలో నిర్మాణాలను హౌసింగ్ ఏఈ మోహన్‌రావు, వెలుగు ఏపీఎం శ్రీనివాస్ పరిశీలించారు. చీపురుపల్లి మండలం రావివలస జగనన్న కాలనీలో నిర్మాణాలను మండల ప్రత్యేకాధికారి కె.రాజ్‌కుమార్, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, గరివిడి మండలం కోనూరులో నిర్మాణాలను తహసీల్దార్ టి.గోవింద్, హౌసింగ్ ఏఈ సాగర్, గజపతినగరం మండలం కాలంరాజుపేటలో ఇన్‌చార్జి ఎంపీడీఓ పప్పు సుదర్శన్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. – వేపాడ, గంట్యాడ, దత్తిరాజేరు, చీపురుపల్లిరూరల్, గజపతినగరం రూరల్

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి

- జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్



సమన్వయ సమావేశం నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్

చీపురుపల్లి: మండల, గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు తీస్తాయని జిల్లాపరిషత్ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి కె.రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని పంచాయతీల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానంగా హౌసింగ్ పథకంలో భాగంగా ఇళ్ల నిర్మాణాలు త్వరితిగతిన పూర్తయ్యే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నా రు. ఇళ్ల నిర్మాణాల బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు చెప్పారు. మన బడి నాడు–నేడు పథకంలో భాగంగా అలాగే గ్రామాల్లో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేయించాలని, ఉపాధిహామీ పనులు శతశాతం జరిగేలా చూసుకోవాలన్నారు. నిబంధనలు ప్రకారం వేతనదారులకు పని కల్పించాలని, వేసవి దృష్ట్యా ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, తహసీల్దార్ ఎం.సురేష్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువులు

జామి: ఖరీఫ్ 2023 సీజన్‌కి సంబంధించి పంపిణీ చేసేందుకు మండలం లోని పది రైతు భరోసా కేంద్రాల్లో(ఆర్బీకే) పచ్చి రొట్ట విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, అలాగే ఎరువులు అందుబాటుల ఉన్నాయని ఏఓ కిరణ్‌కుమార్ శనివారం తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగు, జనుమ, పిల్లి పెసర, విత్తనాలను 50 శాతం రాయితీపై రైతులకు అందిచనున్న ట్టు చెప్పారు. 10 ఆర్బీకేల్లో యూరియా 140 మెట్రిక్ టన్నులు, డీఏపీ 70 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువులు కావాల్సి న రైతులు ఆర్బీకేల్లో వీఏఏలను సంప్రదించాలని సూచించారు. పచ్చిరొట్ట సాగ వల్ల భూసారం పెరుగుతుందని, నేలలో సేంద్రి య కర్బణం పెరిగి మొక్కకు కావాల్సని పోషకాలు అందుతాయని అన్నారు. ఖరీఫ్ ప్రధాన పంటకు ముందు వీటిని సాగు చేసి భూమిలో కలియదున్నాలని చెప్పారు. వీటి సాగువల్ల రసాయన ఎరువుల వినియోగం తగ్గించవచ్చని వివరించారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

చీపురుపల్లి: పట్టణంలోని జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ఆ కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలి వినోద్‌బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 14 వరకు ఉంటుందని, 1వ తేదీ నుంచే తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో 88 చొప్పున సీట్లు, ఒకేషనల్‌కు సంబంధించి ఎంఎల్‌టీ, సీఎస్‌ఈ గ్రూపుల్లో 40 చొప్పున సీట్లు ఉన్నాయని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మోడల్ స్కూల్‌లో..

దత్తిరాజేరు: మండలంలలోని షికారుగంజి వద్ద ఉన్న మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జూన్ 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, సంబంధిత ధ్రువ పత్రాలను పాఠశాలలో సమర్పించాలని సూచించారు.

పాలిసెట్‌లో కుమరాం విద్యార్థుల సత్తా



సాధన -175వ ర్యాంకు



పరమేష్ -194వ ర్యాంకు



తరుణ్ తేజ - 590వ ర్యాంకు



వి.భార్గవి- 940వ ర్యాంకు

జామి: మండలంలోని కుమరాం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు పాలిసెట్ పరీక్షలో సత్తాచాటారు. శనివారం విడుదలైన పాలిసెట్ ఫలితాల్లో వెయ్యి లోపు ర్యాంకులు నలుగురు, రెండు వేల లోపు ర్యాంకులు నలుగురు, ఆరువేల లోపు ర్యాంకులు ముగ్గురు సాధించారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థిని సాధన 175వ ర్యాంకు, పరమేష్ 194వ ర్యాంకు, ఆర్.తరుణ్ తేజ 590వ ర్యాంకు, వై.భార్గవి 940 ర్యాంకు, కె.మృదుల 1100వ ర్యాంకు, చార్మీ 1,467, రేవతి 1,676, కుసుమ 1,941 ,ప్రసన్న 2,100, మృదుల 4,898, నిరుపమ 6,321వ ర్యాంకు సాధించారు. వీరిని హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

పారదర్శకంగా పథకాల మంజూరు




చీపురుపల్లి: జి.అగ్రహారంలో పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీనాయకులు, అధికారులు

చీపురుపల్లి: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పారదర్శకంగా మంజూరు చేస్తోందని సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ అన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి జి.అగ్రహారంలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. నాయకులు గిరడ రాందాసు, కొసిరెడ్డి రమణ, రౌతు పైడిరాజు, డిజె, బూరాడ మహేష్, తలచిట్ల రాము, మజ్జి శంకర్, ప్రభాత్, కిషోర్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి..

చీపురుపల్లిరూరల్(గరివిడి): పేదబడుగు, బలహీన వర్గాల సంక్షేమ సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని గరివిడి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు కోరారు. శేరీపేట గ్రామంలో శనివారం ‘గడపగడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానిక నాయకులు పిల్ల ఆదినారాయణ, జమ్ము కృష్ణ, కోనూరు పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, అర్థమూరు సర్పంచు పొన్నాడ కుమార్, ఎంపీటీసీ కడుమల రాంబాబు, అలమండ అప్పలనాయుడు, పలు శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.


బాల్యంలోనే నైతిక విలువలు పెంపొందించాలి



ప్రత్యేక శిబిరానికి హాజరైన విద్యార్థులతో బి.కె. శాంతి

చీపురుపల్లి: పిల్లలకు చిన్నతనంలోనే నైతిక విలువలు బోధిస్తే భవిష్యత్ ఆదర్శవంతంగా తయారవుతుందని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం చీపురుపల్లి సేవా కేంద్రం ఇన్‌చార్జి బి.కె.శాంతి తెలిపారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించుకోవడంపై 5వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు శనివారం సాయంత్రం స్థానిక బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణ, నిజాయితీ కలిగి ఉన్నప్పుడే ఎవరైనా ఉన్నత స్థాయికి వెళతారని స్పష్టం చేశారు. ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలన్నారు. విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి, ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు.

సీహెచ్‌సీ గ్రూపులకు యంత్రాల పంపిణీ



వావిలపాడులో సీహెచ్‌సీ గ్రూపునకు ట్రాక్టర్ అందిస్తున్న అధికారులు

వేపాడ: మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు సంబంధించిన సీహెచ్‌సీ (కస్టమ్ హైరింగ్ సెంటర్) గ్రూపులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలను శనివారం అందజేశారు. వావిలపాడు, బల్లంకి,నల్లబిల్లి గ్రూపులు సొమ్ము చెల్లించడంతో వావిలపాడులో ట్రాక్టర్ యూనిట్‌ను రైతులకు అందజేశారు. మండలంలో 12 గ్రూపులకు అయిదు ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు 2, రోటోవేటర్‌లు, 12, ప్లేట్స్ డిస్క్ కట్టర్ తదితర పరికరాలను అందజేశామని ఏఓ యశ్వంతరావు తెలిపారు. డీసీసీబీ సిబ్బంది వై.ఎర్నిబాబు, వ్యవసాయశాఖ సిబ్బంది, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.